నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సైనసైటీస్ సతాయిస్తుందా..**
★నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా.పాపుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-00

**WANTED**




★Hotel Thousand Pillars లో పని చేయుటకు House Keeping, Supervisor, Front Office Executives, సౌత్ ఇండియన్ డిపార్ట్‌మెంట్‌లో టిఫిన్స్ తయారు చేయుటకు అనుభవం కల్గిన వారు వెంటనే సంప్రదించండి, బాలసముద్రం, హన్మకొండ. సెల్: 9908606941, 9182056622. NTW-27269

★ICICI, HDFC, AXIS, INDUSLND బ్యాంక్స్ క్రెడిట్ కార్డ్స్ సేలింగ్ కోసం ఎక్స్‌పీరియన్స్ & ఫ్రెషర్స్ లేడి టెలికాలర్స్ కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్, జాబ్ లోకేషన్-హన్మకొండ. సెల్: 8886188690. NTW-5678

★Wanted Required office boy for an Educational Consultant at Hanumakonda immediate joining Age limit below 35 years. Contact: 7396988311, 7330831311. NTW-00

★Wanted Salesman/ Helpers for Medical Store, Age : 25 to 30, Location: Hanamkonda Chowrasta, Attractive Salary, Cont: 8008682125. NTW-00

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899. NT-310339

**WANTED REPORTERS**
★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373 NT-318380

**కిరాయికి ఇవ్వబడును**
ఇ.నెం. 5-11-1122, హనుమాన్ నగర్ కాలనీ ఆర్చ్ దగ్గరలో ముచ్చర్ల నాగారం చౌరస్తాకు దగ్గరలో హనుమకొండ ఇండిపెండెంట్ ఇల్లు 4 గదులు - ఒక హాలు - కార్ పార్కింగ్, చిన్న ఆఫీసులకు, గోడౌన్లకు, ఒకే కుటుంబానికి అనుకూలం.
Ph: 9000302243

**SHUTTERS FOR RENT**
★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు-20, వెడల్పు-24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164. NTW-00

**PLOT FOR SALE**
★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03. NT-1932

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315008

**BUSINESS OFFER**
★స్వీట్స్ & డ్రైఫ్రూట్స్ డైలీ వ్యాపారం కొరకు 1లక్ష నుండి 5 లక్షల వరకు పెట్టుబడి పెట్టేవారు. సంప్ర : నెలకు 10 వేల నుండి 50వేల వరకు నికర ఆధాయం, పెట్టుబడికి 1 Year లీగల్ అగ్రిమెంట్, జనగాం & HNK, Cell : 8143909459 KMM-00

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# దళితబంధు 2.0

- వరంగల్ జిల్లాలో రెండో విడుత ప్రక్రియ వేగవంతం
- యూనిట్ల కోసం కొనసాగుతున్న లబ్ధిదారుల ఎంపిక
- కొన్ని మండలాలు, డివిజన్లలో పూర్తి
- ఒక్కో లబ్ధిదారు ఖాతాలో రూ.10 లక్షల చొప్పున జమ
- ఇప్పటికే ప్రారంభమైన యూనిట్ల మంజూరు పత్రాల పంపిణీ
- నేటి నుంచి లబ్ధిదారులకు అవగాహన సదస్సులు

*దళితులకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు అమలు చేస్తున్న దళితబంధు రెండో విడుత ప్రక్రియ జోరందుకున్నది. వరంగల్ జిల్లాలోని కొన్ని మండలాలు, డివిజన్లలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి కాగా, మరికొన్ని చోట్ల కొనసాగుతున్నది. ఆదివారం నుంచి ఎంపికైన వారికి అధికారులు అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. కాగా, గురువారం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు రెండో విడుత పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. నర్సంపేటలో మొదట 20 మందికి దళితబంధు యూనిట్ల మంజూరు పత్రాలను అందజేశారు.*

వరంగల్, సెప్టెంబర్ 30(నమస్తేతెలంగాణ) : రెండో విడుత దళితబంధు పథకం అమలును తెలంగాణ ప్రభుత్వం వేగవంతం చేసింది. ఒకవైపు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తూనే మరోవైపు ఎంపికైన వారికి యూనిట్లను పంపిణీ చేసే దిశగా ముందుకు వెళ్తున్నది. ఒక్కో లబ్ధిదారు బ్యాంకు ఖాతాలో రూ.10 లక్షల చొప్పున జమ చేస్తున్నది. ఇప్పటికే వరంగల్ జిల్లాలో కొంతమంది బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. యూనిట్ల ఏర్పాటుపై లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని తాజాగా నిర్ణయించింది. అక్టోబర్ ఒకటి నుంచి ఈ సదస్సులను నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. మొదట పరకాల నియోజకవర్గం పరిధిలోని గీసుగొండ, సంగెం మండలాలు, జీడబ్ల్యూఎంసీకి చెందిన 15, 16, 17 డివిజన్లలో సదస్సు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. కాగా, తొలివిడుత 303 మందికి రూ.30.30 కోట్ల విలువైన యూనిట్లను ప్రభుత్వం అందజేసింది. వీటి నిర్వహణతో లబ్ధిదారులు ఆదాయం పొందుతున్నారు. గతంలో గుమస్తా, డ్రైవర్, కూలీగా పనిచేసిన తాము దళితబంధు పథకంతో ఓనర్లుగా మారామని చాలా మంది మురిసిపోతున్నారు. ఈ నేపథ్యంలో దళితబంధు పథకం ద్వారా రెండోవిడుత 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రతి శాసనసభ నియోజకవర్గంలో 1,100 యూనిట్లను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నియోజకవర్గానికి ఒక జిల్లా స్థాయి అధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించింది. కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలో రెండోవిడుత పథకం అమలుపై స్పెషల్ ఆఫీసర్స్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ఈ మేరకు ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులు దళితబంధు సెల్‌లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. వీటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి దరఖాస్తుదారుల జాబితాలను రూపొందించారు. కొద్ది రోజుల క్రితం ఈ జాబితా నుంచి లబ్ధిదారులను ఎంపిక మొదలైంది. ఇప్పటికే కొన్ని మండలాలు, జీడబ్ల్యూఎంసీ డివిజన్లలో పూర్తయింది. పలు చోట్ల కొనసాగుతోంది. ఎంపికైన వారి పేర బ్యాంకుల్లో అధికారులు ఖాతాలను తెరుస్తున్నారు. గురువారం జిల్లాలో దళితబంధు పథకం ద్వారా రెండోవిడుత యూనిట్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు లాంఛనంగా ప్రారంభించారు. నర్సంపేటలో మొదట 20 మందికి యూనిట్ల మంజూరు పత్రాలను అందజేశారు.

### అవగాహన సదస్సులకు ప్లాన్..

దళితబంధు పథకం ద్వారా ప్రభుత్వం జిల్లాకు 3,421 యూనిట్లను కేటాయించింది. నర్సంపేట, వరంగల్‌తూర్పు నియోజకవర్గానికి చెందినవి 2,200 యూనిట్లు కాగా రాయపర్తి మండలానివి 144, గీసుగొండ, సంగెం మండలాలతో పాటు 15, 16, 17 డివిజన్లకు చెందినవి కలిపి 477, వర్ధన్నపేట, పర్వతగిరితో పాటు జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని జీడబ్ల్యూఎంసీ డివిజన్లవి 600 యూనిట్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం గీసుగొండ, సంగెం మండలాలతో పాటు జీడబ్ల్యూఎంసీకి చెందిన 15, 16, 17 డివిజన్లలో దళితబంధు పథకం యూనిట్ల కోసం 477 మంది ఎంపిక జరిగింది. నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో కూడా ఎనభై శాతం లబ్ధిదారుల ఎంపిక జరిగినట్లు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. రాయపర్తి మండలంలో 144 యూనిట్ల కోసం లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. ఇతర మండలాలు, జీడబ్ల్యూఎంసీ డివిజన్లలో తుది దశకు చేరినట్లు తెలిసింది. దళితబంధు పథకానికి ఎంపికైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో రూ.10 లక్షల చొప్పున వారి ఖాతాలో జమ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు యూనిట్లను సెలక్ట్ చేసుకోవడానికి అవగాహన సదస్సులు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. పరకాల నియోజకవర్గం, జీడబ్ల్యూఎంసీలో ఎంపికైన 477 మందికి ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సురేశ్ వెల్లడించారు. నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని 1,100 మంది దళితబంధు లబ్ధిదారులకు అక్టోబర్ 6 లేదా 7న నర్సంపేటలో అవగాహన సదస్సు నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అవగాహన సదస్సుల అనంతరం అధికారులు లబ్ధిదారులు సెలక్ట్ చేసుకున్న యూనిట్లను కొనుగోలు చేసి పంపిణీ చేస్తారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఐనవోలు, సెప్టెంబర్ 30 : పురుగుల మందు తాగి, చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందాడు. ఎస్సై నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని లింగమోడిగూడెం గ్రామానికి చెందిన రంగు వెంకటయ్య(72) అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 28న పురుగుమందు తాగాడు. గమణించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం దవాఖానలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 29న మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉంది. మృతుడి కుమారుడు మధుకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు..

వర్ధన్నపేట, సెప్టెంబర్ 30 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన నర్సింహుల దినేష్ (22) ఈ నెల 27న రాయపర్తి నుంచి ఊకల్ గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా గట్టికల్లు క్రాస్‌రోడ్డు వద్ద నిలిపి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. దీంతో తలకు గాయాలవడంతో అతడి కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలోనే దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## వయోవృద్ధులకు అధిక ప్రాధాన్యం : కేయూసీ సీఐ అబ్బయ్య

నయింనగర్, సెప్టెంబర్ 30 : చట్టంలో పొందుపర్చిన విధంగా వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని కేయూసీ సీఐ అబ్బయ్య అన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని కేయూసీ పోలీసు స్టేషన్‌లో వరంగల్ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు తొలి వృద్ధ మిత్ర డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వయోవృద్ధులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ, సీనియర్ సిటీజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సయ్య, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం సూపరింటిండెంట్ లక్ష్మీకాంతారెడ్డి, సింగరేణి, ప్రభాకర్‌రెడ్డి, లింగయ్య, సుజాత, లక్ష్మీనారాయణ, రాజేందర్, నరసయ్య, సత్యనారాయణ, ఉపేంద్రాచారి, యాదగిరి, సాంబయ్య, నర్సింహరామయ్య, వేణు, తేరాల యుగేంధర్ తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్ భార్యకు చెక్కు అందజేస్తున్న సీపీ

## కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేత..

సుబేదారి, సెప్టెంబర్ 30 : ఆకస్మికంగా చనిపోయిన పోలీసు కానిస్టేబుల్ కే క్రాంతి కుమార్ కుటుంబ సభ్యులకు పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఉద్యోగ భద్రత చెక్కును అందజేశారు. శనివారం హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో కానిస్టేబుల్ భార్యకు రూ.7 లక్షల 84 వేల 460 చెక్కును సీపీ అందజేశారు.

## సోషల్ మీడియా మండల అధ్యక్షుడి దారుణహత్య

హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 : హసన్‌పర్తి మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి తుమ్మ రాజు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాల్వలో శనివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మడిపల్లికి చెందిన తుమ్మ రాజు(30) బీఆర్ఎస్ సోషల్‌మీడియా హసన్‌పర్తి మండల అధ్యక్షుడు పనిచేస్తున్నాడు. అయితే ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన రాజును గుర్తు తెలియని వ్యక్తులు బలవంతంగా లాక్కొని వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం.. ఈ క్రమంలోనే అతడిని చితకబాది చంపి హత్యచేసి కాల్వలో పడేసినట్లు సమాచారం.. తుమ్మ రాజుకు భార్య, కుమారుడు ఉన్నారు. ఐతే రాజును ఎందుకు హత్య చేశారనే విషయం మాత్రం తెలియరాలేదు. ఈ విషయమై హసన్‌పర్తి ఎస్సై అశోక్‌కుమార్‌ను వివరణ కోరగా, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై తెలిపారు.